కూలిందెట్లా? మింగిందెవరు?

వాడుకలోనే 80,377.36 కోట్ల నీటిపంపిణీ వ్యవస్థ
విజయవంతంగా కొనసాగుతున్న కాళేశ్వర ఎత్తిపోతలు
ఎల్లంపల్లి నుంచి కొండపోచమ్మకు గోదావరి పరుగులు

అయినా లక్ష కోట్లు వృథా అంటూ కాంగ్రెస్ దుష్ప్రచారం
మరోవైపు నీటి పంపిణీకి దీన్ని వాడుతామంటూ ప్రకటన
కాళేశ్వరానికి ఖర్చుచేసిందే రూ.93,872 కోట్ల నిధులు

మేడిగడ్డ కుంగింది.. కాళేశ్వరం కథ ఒడిసింది.. ప్రాజెక్టు పనికిరాదు.. లక్ష కోట్లు వృథా.. ఠడీజైన్ మొదలు ప్రతి పథకంలో ఉంది, ఇప్పుడూ కాంగ్రెస్, కొందరు కుహనా మేధావులు చేస్తున్న వాదనలివి. ప్రాజెక్టు పనితీరుపై మీనమేషాల అవగాహన లేకుండా చేస్తున్న అడ్డగోలు మాటలివి. మరి అదే ప్రాజెక్టితే ఎల్లంపల్లి నుంచి కొండపోచమ్మ వరకు జలగర్జనలెక్కడివి? గోదావరి జలాలు పరుగున కొండపోచమ్మ సిగకెట్టి చేలనయ్? మేడిగడ్డ బరాజ్‌లో మొత్తం 85 గేట్లు. కుంగింది 2 పిల్లర్లు. అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో నీటి లీకేజీలున్నా వాటిని అధికారులు నిరోధించారు. అయినా కాళేశ్వరం ప్రాజెక్టు పరిరాకుండా పోలేదు. ఎల్లంపల్లి నుంచి కొండపోచమ్మ వరకు పంపులు జలగర్జన చేస్తున్నాయి. సారంగాలు తలి, కాలువల్లోకి జాల, కొందలను ఎగజూకుతున్న గోదావరి జలాలను కాళేశ్వరం ప్రాజెక్టు ఎదురెక్కిస్తూనే ఉన్నది. మరి లక్ష కోట్ల అవినీతి ఎక్కడ జరిగింది? ఎలా జరిగింది? ఈ ప్రవారంలో వాస్తవమేమిటి? అనే అంశాలపై తెలంగాణ సమాజం ముందు ఖుల్లంఖుల్లంగా తెలిపేందుకు 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనం

(మ్యాకర రవిపుమార్)

హైదరాబాద్, సెప్టెంబర్ 14 (నమస్తే తెలంగాణ): నీళ్లు లేకనే తెలంగాణ బీడైంది. రైతు ఆత్మహత్యలకు నెలవైంది. బతుకు పాక్కి లైంది. ఆ కక్ష కోసమే దశాబ్దాల పాటు తండ్లాడి.. వాటిని ఒడిసిపట్టా లని ఆరాటపడింది. ఆ పోరాటంలోంచి పుట్టిందే కాళేశ్వరం. 2016లో రూ.81,911 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణానికి టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. 2023 వరకు మొత్తంగా ఖర్చు చేసింది రూ.93,872 కోట్లు. అందులోనూ ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు కోసం 2016 వరకు ఖర్చుచేసిన నిధులు రూ.10,146.64 కోట్లు. ఈ నిధులను మినహాయిస్తే కాళేశ్వరం ప్రాజెక్టు కోసం నికరంగా ఖర్చుచేసింది రూ.83,725.36 కోట్లు. మరి ప్రాజెక్టు నిర్మాణంలో రూ.లక్ష కోట్ల అవినీతి ఎక్కడ జరిగింది? ఎలా జరిగింది? అంటే అది పచ్చి అబద్ధం అని తేలిపోతున్నది. ప్రాజెక్టుపై రాజకీయ దుష్ప్రచారం తప్ప మరేమీ లేదని తేటతెల్లమవుతున్నది. కాంగ్రెస్ నేతల మాటల్లో దొర్లతనాన్ని ఈ గణాంకాలే బయటపడుతున్నాయి.

వినియోగంలోనే 80,377.36 కోట్ల నీటిపంపిణీ వ్యవస్థ

కాళేశ్వరం ప్రాజెక్టును 7 లింకులుగా విభజించారు. మొదటి లింక్‌లో మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి వరకు నీటి తరలింపు వ్యవస్థనంతటినీ లింక్1గా నిర్దయించారు. ఇందులో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లతోపాటు వాటికి సంబంధించిన 8 పంప్‌హౌజ్‌లు ఉన్నాయి. లింక్1 పంప్‌హౌజ్‌లన్నీ ఎప్పుడంటే అప్పుడు వినియోగించుకునేం దుకు సిద్ధంగా ఉన్నాయి. అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో సాధారణంగా అన్ని బరాజ్‌లలో కనిపించే సీపేజ్ సమస్యలు ఉన్నాయి. వాటిని కూడా ఇప్పటికే గ్రౌటింగ్ చేసి నీటి నిల్వను సిద్ధం చేశారు. ఇక సమస్యల్లా ఒక్క మేడిగడ్డ బరాజ్‌లోనే. అది కూడా 7వ బ్లాక్‌లోని 20, 21వ పిల్లర్లు మాత్రమే. అక్కడ కూడా అండర్‌మైనింగ్ జరిగి పిల్లర్ కింది ఇసుక కొట్టుకుపోవటం వల్ల కుంగింది. అక్కడ ఆ సమస్య మినహా బరాజ్‌లో మిగతా 6 బ్లాక్‌లలో ఎలాంటి సమస్య లేదు. గేట్లున్నీ సమ రంగానే పనిచేస్తున్నాయి. ఇటీవల భారీ వరద వచ్చినా మేడిగడ్డ బరా జ్‌లో ఎలాంటి సమస్యలు తలెత్తలేదు. ప్రస్తుతం మేడిగడ్డ మినహా కాళేశ్వరం ప్రాజెక్టులోని ఏ లింకులోనూ సమస్యలేవీ. అన్ని లింకు వంతంగా పనిచేస్తున్నాయి. అందుకు ప్రస్తుతం ఎల్లంపల్లి నుంచి కొండపోచమ్మసాగర్ వరకు నీటిఎత్తిపోతలే నకీసాక్ష్యం. ఈ లెక్కన మేడిగడ్డ బరాజ్‌కు వెచ్చించిన రూ.3,348 కోట్లు మినహా రూ.80,377.36 కోట్ల పినియోగంలోనే ఉన్నాయి.

ఏనాడూ ఎల్లంపల్లి పూర్తిగా నింపలే

ఎల్లంపల్లి ప్రాజెక్టును తామే నిర్మించామని కాంగ్రెస్ సర్కారు చెప్పున్న గొప్పలన్నీ ఒట్టిమాటలే. ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేసినా దానిని పినియోగంలోకి తీసుకురాలేదన్నది అంతే వాస్తవం. ఎల్లం పల్లి ప్రాజెక్టును జలయజ్ఞంలో భాగంగా 2004లో రూ.3,177 కోట్లతో చేపట్టారు. తెలంగాణ వచ్చేనాటికి ప్రాజెక్టు రూ.3,947.27 కోట్లు ఖర్చుపెట్టారు. అంటే మొత్తంగా 20.16 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో చేపట్టిన ఈ రిజర్వాయర్‌లో తెలంగాణ ఏర్పడేనాటికి ఏనాడూ 5 టీఎంసీలకు మించి జలాలను నిల్వ చేయలేదంటే పరిస్థి తులు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఎల్లంపల్లి నుంచి మిడ్‌మానేరుకు 2016 నుంచి నీటిని ఎత్తిపోస్తున్నా.. ఎల్లంపల్లిని పూర్తిస్థాయిలో నింపలేదు. ఎల్లంపల్లి నుంచి మిడ్‌మానేరుకు నీటిని ఎత్తిపోయడం ప్రారంభించిన 2016 నుంచి 2023 వరకు ఎల్లంపల్లి నుంచి మిడ్‌మానేరుకు ఎత్తిపోసిన నీరు 1,100 టీఎంసీలు. ఇందులో